


# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం । 28 । జులై । 2023 । పేజీలు : 6


## మంత్రిని మర్యాధపూర్వకంగా కలిసిన అధనపు కలెక్టర్

**సూర్యాపేట జూలై 27 మనంప్రతినిధిః**

సూర్యాపేట జిల్లా అధనపు కలెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించిన చెక్క ప్రియాంక గురువారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నివాసంలో కలిసి పూలబోకేను అందజేశారు. ఈ సందర్భంగా అధనపు కలెక్టర్‌కు మంత్రి శుభాకాంక్షలు తెలుపుతు ప్రజా సమస్యల పరిష్కారంలో ఉత్సహంగా పనిచేయాలని విధినిర్వాహణలో ప్రజల మెప్పు పొందాలని సూచించారు.



## 18 సంవత్సరాలు నిండిన వారందరు ఓటర్ నమోదు చేసుకోవాలి : కలెక్టర్



**సూర్యాపేట జూలై 27 మనం ప్రతినిధిః**
జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ కార్డు కొరకు నమోదు చేసుకోవాలని, తద్వారా వారికి ఓటు హక్కును కల్పించడం జరుగుతుందని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో పోలింగ్ కేంద్రాల క్రమబద్దీకరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గాల వారిగా పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... ఓటర్ జాబిత సవరణపూర్తిస్థాయిలో ఉండేలా కృషి చేస్తున్నామని, పోలింగ్ కేంద్రాల మార్పులపై రాజకీయ పార్టీలు అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాలను పరిశీలించేందుకు టీమ్‌లను పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, తహసిల్ధార్ వెంకన్న, కాంగ్రెస్, సిపిఎం, బిఆర్‌ఎస్, బిఎస్‌పి పార్టీల నుండి నాయకులు చకిలం రాజేశ్వర్రావు, కొట గోపి, దేవరశెట్టి సత్యనారాయణ, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## అలసత్వం వలదు అప్రమత్తంగా ఉండాలి

**- వాతావరణ శాఖా హెచ్చరికలు బే ఖాతార్ చేయొద్దు -రాష్ట్ర విద్యుత్ మంత్రి జగదీష్ రెడ్డి**



**నల్గొండ జులై 27 (మనం ప్రతినిధి ) :**
వాతావరణ శాఖా హెచ్చరికలు ఎంత మాత్రం బే ఖాతార్ చేయవద్దని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి నల్లగొండ జిల్లా అధికార యంత్రాంగానికి సూచించారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ఏంత మాత్రం అలసత్వం వలదని అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. తాజాగా కురుస్తున్న భారీ వర్షాల తో నల్లగొండ జిల్లాలో ఉత్పన్నమవుతున్న పరిస్థితుల పై గురువారం సాయంత్రం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి జగదీష్ రెడ్డి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.స్థానిక శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ,మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ ,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిక్షమయ్య మృతి పార్టీకి తీరని లోటు : మంత్రి



**పెన్‌పహాడ్ జూలై 27 మనం న్యూస్ః**
మండల పరిధిలోని దూపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దొంగరి బిక్షమయ్య ఇటివల గుండెపోటుతో మృతి చెందగా గురువారం మృతుని దశదిన కర్మకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బిక్షమయ్య కుటుంబాన్ని పార్టీ అన్ని విధాలుగా అండగాఉంటుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో వృద్ధులు మహిళలతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని, కేవలం 09 సంవత్సరాలలోనే అభివృద్ధి అంటే ఏంటో సిఎంకేసిఆర్ చూపించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగేంధర్, నాయకులు మామిడి అంజయ్య, వెన్నె సీతరాంరెడ్డి, బిట్టు నాగేశ్వర్రావు, నాగార్జున, వెంకటేశ్వర్లు, రాంబాబు, సోమయ్య, వీరయ్య, అరవింద్, రవియాదవ్, ఒట్టెద్దు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవీన మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో ఐసీయూ విభాగం సీజ్ చేసిన వైద్యాధికారులు

- డాక్టర్స్ కాలనీలో ప్రైవేట్ ఆస్పత్రులపై తనిఖీలు చేస్తున్న వైద్య అధికారులు
- డాక్టర్స్ కాలనీ ఏ ప్రైవేట్ హాస్పటల్స్ దందా..!
- మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో ఉండని పర్మినెంట్ డాక్టర్లు..!
- ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేట్ ఆస్పత్రుల్లో డ్యూటీ లు..!
- వైద్య ఆరోగ్యశాఖ ఆఫీసర్ల ఆకస్మిక తనిఖీల్లో గుట్టురట్టు..!






**మిర్యాలగూడ జులై 27 (మనం న్యూస్)**
:నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీ మెడికల్ మాఫియాకు అడ్డాగా మారింది. తమ ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చిన పేషెంట్ కు ఆ స్థాయిలో వైద్యం అందించే సదుపాయం తమ దగ్గర ఉందా లేదా అర్హత కలిగిన డాక్టర్లు ఉన్నారా లేరా అనే విషయం తెలియకుండా ఏ టెస్ట్ కు ఎంత ఫీజు అనేది కనీసం బోర్డు ఏర్పాటు చేయకుండా పేషెంట్ ఆసుపత్రికి వచ్చిందే ఆలస్యం లేని హడావిడి చేస్తూ అక్కరలేని ట్రీట్ మెంట్ చేస్తూ పేషెంట్ బంధువులను కంగారు పెడుతూ రోజుకు రూ.15 వేల నుంచి 20 వేల చార్జ్ వేస్తూ ఇక్కడ ప్రైవేట్ హాస్పిటల్స్ తమ దందాను కొనసాగిస్తున్నాయి. చివరి నిమిషం వరకు పేషంట్ అప్డేట్ ఇవ్వకుండా ఫీజులు మాత్రమే వసూలు చేసే ఇక్కడ ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం పరిస్థితి విషమించిన, సరైన డాక్టర్లు లేక పేషెంట్ ప్రాణాలు పోతే కుల, ఇతర సంఘాల పెద్ద మనుషులు, ఆస్పత్రి మేనేజ్ మెంట్ కలిసి ఓ రెండు రోజులు చర్చలు జరిపి బాధిత ఫ్యామిలీకి ఎంతో కొంత చెల్లిస్తూ వైద్య వ్యాపారం కొనసాగిస్తున్నాయి. ఇక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సైతం మొక్కుబడి తనిఖీలతో పాటు మామూళ్ల కక్కుర్తి తో ఇక్కడి ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడి కంట్రోల్లోకి రావడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా హాస్పిటల్స్ కనీస పర్మిషన్లు పొందకుండా ప్రైవేట్ ఆస్పత్రులను ఏర్పాటు చేయడం మరోవైపు అరకొర పర్మిషన్లు పొందిన మల్టీస్పెషా లిటీ హాస్పిటల్లో పూర్తిస్థాయిలో స్టాఫ్, పర్మినెంట్ డాక్టర్ లేకుండానే ఐసీయూ విభాగాన్ని రన్ చేస్తూ పేషెంట్లకు మెరుగైన వైద్యం అందుతుందన్న భరోసా ఇవ్వకుండానే కనీసం నిబంధనలు పాటించకుండానే మెడికల్ దోపిడీకి పాల్పడుతున్న తీరు గురువారం ఇక్కడి డాక్టర్స్ కాలనీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిమల కొండలరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఆకస్మిక తనిఖీల్లో బట్ట బయలయింది.

**60 నుంచి 80 శాతం ప్రభుత్వ డాక్టర్లవే ఇక్కడ ప్రైవేట్ ఆస్పత్రులు..!**

డాక్టర్స్ కాలనీలో చేపట్టిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించిన వేళ నవీన మల్టీ

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## – జిల్లా కలెక్టర్ పమేల సత్పత్తి

**భువనగిరి, జూలై 27 (మనం న్యూస్):** జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితులపై జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి తెలిపారు. గురువారం నాడు ఆమె రాజపేట మండలం రఘునాథపురం పొట్టిమర్రివాగు, చల్లూరు, బేగంపేట రేణిగుంట వాగులను పరిశీలించారు. వాగుల వద్ద 24/7 నిరంతర గస్తీ ఉండాలని అధికారులను ఆదేశించారు. చెరువులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తునందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇంటి నుండి బయటకి రాకుడదని, అత్యవసర సహాయం కోసం 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్ నెంబర్ 08685 – 293312, వాట్సాప్ నెంబర్ 9121147135 వినియోగించుకోవాలని కోరారు. గ్రామాలలో టామ్ టామ్ ద్వారా పాతబడిన ఇళ్లలో, శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో, నీటికి బాగా నానిన ఇళ్ళల్లో ఎవరినీ ఉండనీయకుండా దగ్గరలో ఉన్న కమ్యూనిటీ హాల్, గ్రామ పంచాయతీ భవనం, పాఠశాలల్లో, సురక్షిత



ప్రాంతాలలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి నష్టం జరగకుండా క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్, పోలీసు అధికారులు ఉన్నారు.

## నాలా ఆక్రమణతో అవస్థలు పడుతున్న ప్రజలు



**సూర్యాపేట టౌన్ జూలై 27 మనం న్యూస్ః** పట్టణంలోని 16వ వార్డు తిరుమల నగర్‌లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఖమ్మం రోడ్డు భారత్ పెట్రోల్ బంక్, జాలు బావి మూసి కెనాల్ కింది భాగం నుండి వచ్చే వర్షపు నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇంట్లో నుంచి బయటకు వచ్చే పరిస్థితి సైతం లేకుండా పోయిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సలిగంటి వీరేంద్ర తెలిపారు. గురువారం ఆ వార్డులోని ఆక్రమణకు గురైన నాలాను ప్రజలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గత కొన్నేళ్లుగా ఇక్కడి ప్రాంతం కొందరి ఆక్రమణదారులు హస్తగతం చేసుకుని నిర్మాణాలు చేపట్టడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని, ఈ విషయమై పలు మార్లు మున్సిపల్ కమీషనర్‌కు, ఆర్డీఓ, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, అయిన ఎటువంటి ప్రయోజనం లేకుండాపోయిందని, దీంతో వర్షాలు కురిసినప్పుడల్లా ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఇకనైన సంబంధిత అధికారులు నాలాలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని ప్రజలను ఈ అవస్థలను నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## వర్షపు నీరు తొలగింపు



**తిరమలగిరి జూలై 27 మనం న్యూస్ః** పట్టణంలోని 8వ వార్డులో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడకుండా వెంటనే జేసిబి సహాయంతో గురువారం స్థానిక కౌన్సిలర్ శాగంటి అనసూర్య రాములు నీటిని, పేరుకుపోయిన చెత్త చెదరాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ రాములు, వార్డు ఇంచార్జ్ మైసూర్, పాల్గోన్నారు.

## మదారు సేవలు చిరస్మరణీయం: బీఆర్ఎస్ శ్రేణులు

### ......వారి వ్యవసాయ క్షేత్రంలో నివాళి అర్పించిన కుటుంబ సభ్యులు, నాయకులు

**చింతపల్లి జూలై 27(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామానికి చెందిన దివంగత నేత మాజీ సర్పంచి కాషగోని మదారు ధర్మపత్నీ లక్ష్మమ్మ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ శ్రేణులు తెలిపారు. ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని గొడుకొండ్ల వారి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన విగ్రహాలకువారి కుమార్లు కోడళ్లు, బీఆర్ఎస్ నాయకులు పూల మాల వేసి గురువారం ఘన నివాళి అర్పించారు. ఈ మేరకుపలువురు నాయకులు మాట్లాడుతూ.... మదారు సమాజంలోని ప్రజలతో మమేకంగా ఉంటూ సమస్యల సాధన కోసం కృషి చేసేవారన్నారు. నివాళి అర్పించిన వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాషగోని వెంకటయ్య, హేమలత,దేవస్థాన ఆలయ కమిటీ ఛైర్మన్ కాషగోని యాదయ్య ధర్మపత్నీ వరలక్ష్మీ, కేశగోని



రవీందర్‌గౌడ్, మల్లోజు జగన్,బీఆర్ఎస్ గ్రామశాఖాధ్యక్షుడు ఆకుతోట నరసింహా, బాదేపల్లి నిరంజన్ గౌడ్, అంకం శ్రీను, పోలేపల్లి నరేష్, ఉప సర్పంచి కట్కూరి నారాయణగౌడ్, మహేష్, తమ్మడగోని శంకర్, శ్రవణ్, లాలుగౌడ్, ఎండి.ఆజీమ్, పాల్గొన్నారు.

## అనంతారం వాగును పరిశీలించిన ఎమ్మార్వో

**తిరుమలగిరి జూలై 27 మనం న్యూస్ః** మండల పరిధిలోని అనంతారం బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున గురువారం స్థానిక ఎమ్మార్వో రమణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఇటివల కురుస్తున్న భారీ వర్షాలతో బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని, ఆ ప్రాంతంలో ఎవరు వెళ్లకూడదని, వాగులు వంకలు, చెరువులు అలుగు పోస్తున్నాయని, ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని, అదేవిధంగా రైతులు వ్యవసాయ క్షేత్రంలోని పంపుషెడ్ల వద్ద కరెంట్ స్టార్టర్లును పెట్టె ప్రయత్నం చేయవద్దని సూచించారు. ఎలాంటి ప్రమాదాలు ఎదురైన వెంటనే రెవెన్యూ,



పోలీస్‌శాఖలకు ఫోన్ చేయాలని తెలిపారు. ఆయనవెంట ఎంపిడిఓ ఉమేష్‌చారి, కమీషనర్ దండు శ్రీను, ఎస్సై ప్రసాద్, ఎంపిఓ మారయ్య, తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం: మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్, మాజీ సర్పంచి జంగయ్యగౌడ్

**చింతపల్లి జూలై 27(మనం న్యూస్):** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎంపీటీసీ మునుకుంట్ల శేఖర్ గౌడ్, మాజీ సర్పంచి కొప్పుల జంగయ్య గౌడ్ అన్నారు. చింతపల్లి మండలం పోలేపల్లిరాంనగర్ గ్రామంలోగురువారం ఏర్పాటు చేసిన విలేకర్లతో వారు మాట్లాడారు. కొంతమంది నాయకులు పోలేపల్లిరాంనగర్ గ్రామానికిచెందిన కాంగ్రెస్ పార్టీ వారు బీఆర్ఎస్‌లో చేరారని అసత్య ప్రచారం



చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వహయంలో చేసిన అభివృద్ధి జరిగిందని ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖాధ్యక్షుడు కోడిదూటీ శంకర్,ఎంపీటీసీ సునీత వసంత్ నాయక్, ప్రధాన కార్యదర్శి ముద్దం మల్లేష్ గౌడ్, నేనావత్ జైపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నవీన మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో ఐసీయూ విభాగం సీజ్ చేసిన వైద్యాధికారులు

(మొదటి పేజీ తరువాయి)

స్పెషాలిటీలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి డాక్టర్ అలుగుబెల్లి జగన్ రెడ్డి, అదే విధంగా కిన్నెర మల్టీ స్పెషాలిటీలో దామరచర్ల మెడికల్ ఆఫీసర్ అడావత్ నాగేశ్వర రావు విధుల్లో ఉండగా వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇక్కడి డాక్టర్స్ కాలనీలో ప్రస్తుతం ఉన్న ప్రైవేట్ ఆస్పత్రుల్లో 60 నుంచి 80 శాతం హాస్పిటల్స్ ప్రభుత్వ వైద్య సంస్థల్లో విధులు నిర్వర్తించే డాక్టర్లవేనని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సొంతంగా ఏర్పాటు చేసుకున్న తమ ప్రైవేట్ క్లినిక్ లకు పేషెంట్లను తీసుకెళ్లడం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండకపోవడంతో పేద ప్రజలకు సరైన వైద్యం అందడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డాక్టర్స్ కాలనీల్లోని సెల్లార్లు, ఇరుకు గదుల్లో, ఒకే కాంప్లెక్స్ లో పీడియాట్రిక్, న్యూరో, ఇతర హాస్పిటల్స్ ను రన్ చేస్తూ వచ్చే పేషెంట్లకు లిఫ్ట్ సదుపాయం లేకుండానే ప్రైవేట్ ఆస్పత్రులను ఏర్పాటు చేసి తమ మెడికల్ దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. తాజాగా జిల్లా వైద్యాధికారుల తనిఖీల్లో సర్కార్ ఆసుపత్రుల్లో ప్రభుత్వ డాక్టర్ల మొక్కుబడి పనితీరు ప్రైవేట్ ఆస్పత్రల నిర్వహణ లోపాలు బహిర్గతమయ్యాయి.

### రూల్స్ పాటించని ప్రైవేట్ హాస్పిటల్స్ సీజ్

డాక్టర్స్ కాలనీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆఫీసర్ అనిమల కొండల్ రావు, డీఎం వో రవి శంకర్, డిప్యూటీ డిఎంహెచ్ వో కేస రవితో కలిసి పలు మల్టీ స్పెషాలిటీ, జనరల్, గైనిక్ ఆస్పత్రులు సహా ఇతర ప్రైవేట్ ల్యాబ్స్, ఫిజియో థెరపీ సెంటర్లపై గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కాగారూల్స్ కు విరుద్ధంగా నడుస్తున్న నవీన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ల్యాబ్, ఐసీయూ విభాగంతో పాటు కిన్నెర, అనిత, సేఫ్ హాస్పిటల్స్ తో పాటు ల్యాబ్స్, ఎక్స్ రే సెంటర్లను సీజ్ చేసినట్లు చెప్పారు. తనిఖీల్లో హెచ్‌ఈవో లు ప్రభాకర్, వాసు దేవరెడ్డి ఉన్నారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**తుంగతుర్తి జూలై 27 మనం న్యూస్ః** ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు మండల వ్యాప్తంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మార్వో రాంప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి, గొట్టిపర్తి, రావుల పెల్లి గ్రామాలలో చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రజలు పురాతన భవనాలలో ఉండకూడదని, విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, చిన్నారులను సాధ్యమైనంతవరకు బయటకు రానివ్వకూడదని, గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని పేర్కోన్నారు. ఆయన వెంట ఆర్‌ఐ రవీందర్‌రెడ్డి, సర్పంచ్ అబ్బాగాని పద్మా, వెంకన్న, నాగయ్య, కటికి రెడ్డి వెంకన్న, మల్లయ్య, సుధాకర్, వీరస్వామి, తదితరులు పాల్గోన్నారు.

## నోట్ బుక్స్ ఫాడ్స్ పంపిణి



**పెన్‌పహాడ్ జూలై 27 మనం న్యూస్ః** మండల కేంద్రంలోని బాలుర వసతి గృహం చీదేళ్ల సింగిల్ విండో చైర్మన్ వెన్నె సీతరాంరెడ్డి జన్మదినం వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ మిఠాయిలు పంపిణి చేశారు. అనంతరం సీతరాంరెడ్డి విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాలు, పాడ్స్‌ను పంపిణిచేశారు. విద్యార్థులను బాగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఓ సోమ్లానాయక్, లక్ష్మణ్, నాగరాజు, వార్డెన్ నరేష్, తదితరులు పాల్గోన్నారు.

# మండలంలో అస్తవ్యస్తంగా మారిన రవాణా వ్యవస్థ

**రత్నవరం వాగుపై వంతెన నిర్మించడంలో అధికారులు ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలం**

**తెల్లబల్లిలో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలి**

**పలువురుకి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ అంజియాదవ్**

**నడిగూడెం, జూలై27(మనం న్యూస్):** మండల పరిధిలోని అస్తవ్యస్తంగా మారిన రవాణా వ్యవస్థ ప్రజల రాకపోకలకు అంతరాయం బిక్కుబిక్కుమంటూ గ్రామస్థులు రోడ్లు దాటుతున్నారు. అని డాక్టర్ అంజియాదవ్ అన్నారు. గురువారం 9వ రోజు మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనేక కార్యక్రమాలు భాగంగా నడిగూడెం మండల పరిధిలోని రత్నవరం, తెల్లబెల్లి, ఈకేపేట రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం గ్రామాలలో పర్యటించిన డాక్టర్ అంజియాదవ్ ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రత్నవరం వాగుపై 20 సంవత్సరాలుగా వంతెన నిర్మించకపోవడం వలన నగూడెం మండల కేంద్రానికి గ్రామస్తులు వెళ్లాంటే ఎన్నో ఇబ్బందులు గురువతున్నారని తెలిపారు. వెంటే నియమించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు, తోట మలాకర్, రామలక్ష్మణ్, కరుణాకర్, పవన్, వెంకటేష్, బాబు, నవీన్, బాలు, గోపి, బాణావత్ రాజా, సాయి, సంతోష్, గోపి, సునిత, రమరిణ, నవీన్, అభినవన్, నందు, చంటి తదితరులు పాల్గొన్నారు.



## ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డిఎఫ్ఓ



**నడిగుడెం**
**జూలై 27 మనం న్యూస్:** ఇటివల కురుస్తున్న వర్షాలకు వరదనీరు ప్రవహించి వాగులు వంకలు పూర్తిగా జలమయంగా మారటంతో ఆయా ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎఫ్ఓ సతీష్కూమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రత్నవరం, నడిగుడెం, చాకిరాలతో పాటు పలు గ్రామాలలో నున్న చెరువులు, మేజర్కాలువలను పరిశీలించి అక్కడక్కడ కంప చెట్లను జేసిబితో తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వరద ఉధృత ంగా ఉండటంతో పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తతో ఉండాలని, ఏదైనా ఇబ్బంది కలిగితే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలనారు. ఆయనవెంట ఎస్సై ఏడుకొండలు, ఎమ్మార్వో నాగేశ్వ్రరావు, ఎంపిడిఓ ఎర్రయ్య, ఎంపిఓ లింగారెడ్డి, సర్పంచ్ పద్మా, నాగలక్ష్మి, మల్లేష్యాదవ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అధనపు కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ ఉద్యోగులు

**సూర్యాపేట టౌన్ జూలై 27 మనం న్యూస్:** ఇటివల పేట జిల్లాకు అధనపు కలెక్టర్గా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన చెక్క ప్రియాంకను గురువారం తన చాంబార్లో మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డితో పాటు సిబ్బంది మర్యాధపూర్వకంగా కలిసి పూలబోకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో ఈఈ జికెడి ప్రసాద్, డీఈ సత్యారావు, ఎఈలు సుమంత్, వరుణ్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పలు వార్డులలో వర్షపు నీరు నిలువకుండా చర్యలు మున్సిపల్ పరిధిలోని పలు వార్డులను గురువారం మున్సిపల్ కమీషనర్ రామాంజులారెడ్డి, సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో నీరు నిలువకుండా చెత్త చెదారాలను, అడ్డుగా ఉన్న చె ట్లను జెసిబితో



తొలగించారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఏదురైతే వెంటనే మున్సిపల్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇవ్వాల్సిన చరవాణి సంఖ్య 08684220049 కు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సారగండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నేరవేర్చాలి

**సూర్యాపేట టౌన్ జూలై 27 మనం న్యూస్:** గత కొన్ని రోజుల నుండి తమ న్యాయ డిమాండ్లను నేరవేర్చాలని మండల కార్యాలయాల వద్ద నిరసన తెలుపుతున్న ప్రభుత్వం నుండి ఏటువంటి ప్రకటన రాకపోవడంతో గురువారం పలు మండలాల గ్రామ పంచాయితీ కార్మికులంతా ఏకమై జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు, సిఐటియు నాయకులు మాట్లాడుతూ...... వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తమ డిమాండ్లను నేరవేర్చాలని కోరుతున్నామని, అయిన ప్రభుత్వం తమకు న్యాయం చేయడంలేదని, తమను కాదని సంబంధిత అధికారులు గ్రామాలలో వందల రూపాయలు చెల్లించి రోజువారి కులీలతో పని చేయిస్తున్నారేకాని



తమ డిమాండ్లను పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇప్పటికైన ప్రభుత్వం తమను గుర్తించి డిమాండ్లను నేరవేర్చాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెమ్మది వెంకటేశ్వర్లు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకిచ్చిన హమీలు నేరవేర్చాలి

– సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**హుజూర్‌నగర్,జూలై27,మనంన్యూస్:** ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హమీలను నేరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అ్నరు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన హజరై మాట్లాడుతూ... అధికారంలో ఉన్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన ప్రతి హమీని నేరవేర్చాలని లేనియడల సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో అన్ని నియోజవర్గాలలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. హమీల అమలుకై ఆగస్టు 7న సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులకు రుణమాఫీ, గృహలక్ష్మీ పథకం అమలు, కొత్త రేషన్‌కార్డులు, పొడుభూమి రైతులకు పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గసభ్యులు పాలకూరి బాబు, దేవరం మల్లిశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, కొప్పోజు సూర్యనారాయణ, ఉమ పాల్గొన్నారు.




## సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చింతపల్లి జూలై 27(మనం న్యూస్):** సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.చింతపల్లి మండలంలోని పోలేపల్లిరాంనగర్ గ్రామానికి చెందిన 80 మంది కాంగ్రెస్ పార్టీ నుంచిఎమ్మెల్యే సమక్షంలో గురువారం బీఆర్ ఎస్‌లోకి చేరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ....గ్రామాల్లోని ప్రజలకు పూర్తి స్థాయిలో మౌళిక వసతి సౌకర్యాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో అవినీతితో కూరుకపోయి ప్రజా సంక్షేమన్ని విస్మరించిదన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో అన్నీ వర్గాల ప్రజలకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో దేవరకొండ ఖిల్లాపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు, జిల్లా నాయకులు ముద్దం జోగయ్యగౌడ్, కొప్పుల రాములు గౌడ్, ఉప సర్పంచి ఈరటీ పద్మ శేఖర్‌యాదవ్, పిట్టల రాములు, ఈరటీ చిన్న శేఖర్, నేనావత్ సుమన్ నాయక్, ముద్దం తిరుపతయ్య పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**– టియుడబ్ల్యూజే (ఐ జే యు) డిమాండ్**

**మిర్యాలగూడ జులై 27 (మనం న్యూస్) :** అర్హులైన జర్నలిస ్టలందరికీ ఇళ్ల స్థలాలు మం జూరు చేయాలని టి యు డబ్ల్యూజ ే(ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు కలిమెల నాగయ్య ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మిర్యాలగూడ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద గురువారం సీఎం కేసీఆర్ కు పోస్ట్ కార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు కీలక భూమిక పోషించారని అన్నారు. స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పక్కా ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఉద్యమ నేతగా, ముఖ్యమంత్రిగా కెసిఆర్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం పదేళ్ల కాలంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు. వివిధ వర్గాల సంక్షేమం పేర పలు పథకాలు ప్రవేశపెడుతున్న సీఎం జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించడం విచారకం ̃మన్నారు. కరోనా, ప్రకృతి విపత్తుల సమయాలలోనూ నిరంతరం విధి నిర్వహ ణలో ఉంటూ కుటుంబ సభ్యుల సంక్షేమన సైతం విస్మరించిన జర్నలిస్టులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పేద వర్గాలకు చెందిన జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు అనారోగ్యాల బారిన పడినప్పుడు నాణ్యమైన వైద్యాన్ని పొందేందుకు జర్నలిస్ట్ హెల్త్ కార్డులను పునరుద్ధరించి కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలగునట్లు చూడగలరని ఆయన కోరారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే నాయకులు, జర్నలిస్టు లు రంగా శ్రీనివాస్, బాలాజీ, సుమన్, పేర్ల వెంకటయ్య, విజయ్, శ్రీనాథ్, కరుణాకర్, రమేష్ నాయక్, బండా వేణుగోపాల్ రెడ్డి, పొదిలహరి, చిట్యాల శ్రీనివాసరావు,కే.ధనుంజయ రెడ్డి.ఎండీ. సమి తదితరులు పాల్గొన్నారు .



## ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు కళాజాత ప్రదర్శన

**జాజిరెడ్డిగూడెం, జూలై27(మనం న్యూస్):** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ హరితహారం, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. హరితహారంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల,నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బుద్ధవనం ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటుతాను

**– బాలీవుడ్ నటుడు గగన్ మాలిక్**

**నాగార్జున సాగర్ జూలై27 మనం న్యూస్ :** అంతర్జాతీయ స్థాయి బౌద్ధ వారసత్వ దీమ్ పార్క్ – బుద్ధవనం లోని ప్రత్యేకతలు తనని ఎంతగానో ఆకట్టుకున్నాయని బుద్ధవనం ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలలో చాటుతానని క్రికెటర్,బాలీవుడ్ సినీ నటుడు గగన్ మాలిక్ అన్నారు. నాగార్జునసాగర్ లోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధ వనాన్ని ఆయన గురువారం సందర్శించారు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య స్వాగతం పలికి బౌద్ధ వస్త్రంతో సత్కరించి జ్ఞాపికను అందించారు. సిద్ధార్థ గౌతమ అనే చిత్రంలో బుద్ధునిగా నటించి ఐక్యరాజ్యసమితి నుంచి ఉత్తమనటునిగా అవార్డు పొంది, జీ టీవీ రామాయణంలో రాముని పాత్రలో రాణించిన గగన్ మాలిక్ బౌద్ధం పట్ల ఆకర్షితుడై బౌద్ధ ధర్మ ప్రచారకునిగా శ్రీలంక, నేపాల్ థాయిలాండ్, వియత్నం దేశాల్లో గుర్తింపు పొందారు. బుద్ధ వనంలోని బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యానవనం, శ్రీలంక అవుకన బుద్ధ విగ్రహం, స్థూపవనం, మహాస్థూపం చుట్టూ అలంకరించిన బౌద్ధ స్తూపాలు, స్థూపం లోపలి ఆకాశ దృశ్యాల గురించి బుద్ద వనం కన్సల్టెంట్ డాక్టర్ ఈమని శివ నాగిరెడ్డి ఆయనకు వివరించారు. బుద్ద వనంలో బుద్ధునిపై బుల్లితెర, వెండితెర చిత్రాలను తీయడానికి బుద్ధవనం అనువైన ప్రదేశమని ఆదిశగా తాను బాలీవుడ్, టాలీవుడ్ లోని నిర్మాతలతో చర్చిస్తానని బుద్ధ వనానికి అంతర్జాతీయ గుర్తింపు తేవడంలో తెలంగాణ ప్రభుత్వానికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధాభిమాని కే.కే రాజా, బుద్దవనం ఓ ఎస్ డి కె.సూధన్ రెడ్డి, బుద్దవనం డిజైన్ ఇంచార్జ్ శ్యాంసుందర్ రావు పాల్గొన్నారు.



# జలదిగ్బంధంలో గుండాల మండలం



**గుండాల,** గుండాల మండలం లోని గ్రామాలలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలలోని చెరువులు కుంటలు నిండి వాగులు పొంగిపొర్లుచున్నాయి గురువారం రోజున మండలంలోని వస్తా కొండూర్, నూనె గూడెం, గంగాపురం గ్రామాల బ్రిడ్జిల పైనుండి వరదలు తీవ్రంగా ప్రవహించడంతో స్థానిక ఎస్సై యాకన్న తన సిబ్బందితో దారులను మూయించి బందోబస్తు ఏర్పాటు చేశారు దీనితో గుండాల మండలంలోని గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకొని ఇతర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వరదలతో రైతులు బావుల వద్దకు పోలేకపోయారు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ గ్రంథాలయం ప్రాంగణంలో నీరు నిలిచిపోయింది కొన్నిచోట్ల చెట్లు కూలిపోగా పాత ఇండ్లు కూలిపోయాయి వరద ప్రవాహం తగ్గేదాకా రైతులు ప్రజలు వ్యవసాయ బావుల వద్దకు ఇతర ప్రాంతాలకు వెళ్ళవద్దని తాసిల్దార్ జ్యోతి ఎస్సై యాగన్న తెలిపారు.

# గుండు లక్ష్మి భాయ్ మృతి బాధాకరం: ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,జులై 27మనం న్యూస్:** గుండు లక్ష్మి బాయి మృతి బాధాకరమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.గురువారం కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన గుండు తిరపతయ్య భార్య లక్ష్మీబాయి మృతిచెందగా ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు,పదివేల ఆర్థిక సాయం అందజేశారు.వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవిత రాదా రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు సలీం,నాయకులు కాజా,వార్డ్ మెంబర్లు శేషు,అంబేద్కర్,సురేష్,బుచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి ప్రధాని నరేంద్ర మోడీ..

- రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి విడుదల పట్ల హర్షం...
- వచ్చే ఐదేళ్లలో రైతు ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యం...

**- మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ మరియు పి.వి. శ్యామ్ సుందర్ రావు**



**భువనగిరి, జూలై 27 (మనం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ రైతు పక్షపాతి అని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అన్నారు. గురువారం రోజు జిల్లా కేంద్రం భువనగిరి గంజ్ లో ఎన్ ఎఫ్ సి ఎల్ పి ఎం కె ఎస్ కె పొద్దుటూరి రాజేశ్వర్ ఫర్టిలైజర్ షాపు వద్ద కిసాన్ సన్మాన్ నిధి విడుదల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ కార్యక్రమాన్ని ఎల్ఈడి. స్క్రీన్ లో కార్యకర్తలు మరియు రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు 8.5 కోట్ల మంది రైతులకు 14వ విడత కిసాన్ సన్మాన్ నిధి కింద మొత్తం 17వేల కోట్ల రూపాయలు మోడీ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అలాగే భారత రైతాంగానికి ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చాలని ఉద్దేశంతో 2236 రూపాయల సబ్సిడీ భరిస్తూ కేవలం 267 రుపాయలకు ఒక యూరియా బస్తా, 2422 రూపాయల సబ్సిడీ భరిస్తూ కేవలం 1350 రూపాయలతో డి. ఎ. పి బస్తా కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా శ్యాంసుందర్రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీ రూపంలో సాగు చేసే ప్రతి రైతుకు ఎకరాకు సరాసరి 6 వేల రూపాయలు అందిస్తోందని, అంతే గాక ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు కిసాన్ సమ్మాన్ పేరుతో సాలీనా 6 వేల రూపాయలు అందిస్తుందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో రైతులకు ఇచ్చే సబ్సిడీలు ఇవ్వడం మానివేయడమే గాకుండా కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం దేశ వ్యాప్తంగా ఇచ్చే సబ్సిడీ తో కూడిన వ్యవసాయ పరికరాల స్కీమ్ రాష్ట్రంలో అమలు కాకుండా అడ్డుకుంటు న్నారని ఆయన విమర్శించారు. రైతు బంధు ఓట్లు కొల్లగొట్టడానికి ప్రవేశపెట్టినదని, భూస్వాములకు, పారిశ్రామిక వేత్తలకు దోచి పెట్టే స్కీమ్ అని ఆయన విమర్శించారు. రైతులకు మద్దతు ధర ఇవ్వడంతో పాటు పండిన ప్రతి గింజ కోంటున్న మోడి ప్రభుత్వానికి అండగా నిలవాలని, రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్జున ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులు గంగిశెట్టి శ్రీకాంత్, సాంబశివరెడ్డి, లీలా ప్రసాద్, షాపు యజమాని పొద్దుటూరి శ్రీనివాస్ అండ్ బ్రదర్స్ మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పోతంశెట్టి రవీందర్, నారాయణరెడ్డి, దాసరి మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు, జగన్మోహన్ రెడ్డి, మాయ దశరథ, ఉమాశంకర్, పట్నం శ్రీనివాస్, చందా మహేందర్ గుప్తా, పిట్టల అశోక్, మెహమూద్, చిట్టిపోలు శ్రీధర్, ఏ.లక్ష్మణ్, వేణు మాధవ్, వై సంతోష్, వి నగేష్, వి అశోక్ మరియు పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న వీర్ల చెరువును పరిశీలించిన అధికారులు



**ఆత్మకూరు(ఎం), జూలై 27 (మనం న్యూస్):** మండల కేంద్రంలో అలుగు పోస్తున్న వీర్ల చెరువును చౌటుప్పల్ ఏసిపి వెంకట్ రెడ్డి, ఎంపిడిఓ యాదగిరి, ఎస్సై నాగరాజు, మరియు మండల పంచాయతీ అధికారిని పద్మావతీలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువు కుంటలు వాగులు వంకల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి ప్రవాహ ఉధృతి ఎక్కువగా ఉన్నందున చేపల వేట చేయడం మంచిది కాదని, సెల్ఫీలు తీసుకోవడం ప్రమాదకరం అని హెచ్చరించారు.

# ఫార్మా కంపెనీ పై ఒంటికాలుపై నిరసన



**మునుగోడు జులై 27 (మనం న్యూస్) :**

మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో 98వ రోజు చేరుకున్న రిలే నిరాహార దీక్ష దీక్షలో భాగంగా ఫార్మా కంపెనీ వ్యతిరేక కమిటీ సభ్యులు ఎంపీటీసీ భీమనపల్లి సైదులు గ్రామ యువకులు ఒంటి కాలు ప్రదర్శన చేయడం జరిగింది.

# అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పండ్లు పంపిణీ




**నల్గొండ- జులై 27 (మనం న్యూస్) :** అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా మదర్ తెరిసా హెూమ్ లో లైన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిస్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్ల పంపిణీ నిర్వహించారు ఈ సందర్భంగా మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ ఝూన్సీ, వైస్ ప్రెసిడెంట్ ఇందిరా క్లబ్ సభ్యులు సుజాత అరుణ సిస్టర్స్ పాల్గొన్నారు.

# ఈద మల్లమ్మకు ఆర్థిక సాయం అందజేత




**మునుగోడు జులై 27 (మనం న్యూస్) :**

మండల కేంద్ర లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన ఈద యాదయ్య గారి తల్లి ఈద మల్లమ్మ అనారోగ్యంతో పరమపదించారు విషయం తెలుసుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి మరియు మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చల్లమల్ల కృష్ణారెడ్డి గారు 10000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో మునుగోడు మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ పాల్వాయి చెన్నారెడ్డి మునుగోడు పట్టణ అధ్యక్షుడు యాసరాని దినేష్, కాట వెంకన్న, పగిల శ్రీనివాస్, పాలకూరి మహేష్, మానుపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు కూలిన రేకుల ఇల్లు

**అడవిదేవులపల్లి, జులై 27, (మనం న్యూస్ ):** కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు అడవిదేవులపల్లి మండలంలోని జిలకరకుంట గ్రామ పంచాయతీ హేమా తండ గ్రామానికి చెందిన కుర్ర బాలాజీ చెందిన సిమెంట్ రేకుల ఇల్లు కూలిపోయింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులు గూడు లేక భార్య, పిల్లలతో వీధిన పడ్డామని తమకు ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చూడాలని గురువారం మండల తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. వారం నుఉడి కురుస్తున్న వర్షాలకు గురువారం నాడు తమ గూడు కూలిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న మేము రోడ్డున పడ్డామని కన్నీరు మున్నిరైనారు. ఇంట్లో సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయి సుమారుగా లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లినదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తూ వినతి పత్రం లో పేర్కొన్నారు..రోజువారీ కూలీ పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్న తమ కుటుంబానికి ప్రభుత్వం నుఉడి నష్ట పరిహారం ఇప్పించి, తమకు ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థికసాయం అందించి అండగా నిలవాలని వినతి పత్రంలో వేడుకున్నారు.



## యువతకు ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం



**అడవిదేవులపల్లి, జులై 27, (మనం న్యూస్ ):** పేదరికాన్ని జయించి భారతదేశ అత్యున్నతమైన రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన మహోన్నతమైన వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం అని నల్గొండ జిల్లా బంజారా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాలోత్ దశరథ్ నాయక్, జర్నలిస్టు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలిమెల నాగయ్య, యాదవ సంఘం మిర్యాలగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీ యాదవ్ లు అన్నారు. గురువారం అబ్దుల్ కలాం 8వ వర్ధంతి సందర్భంగా స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలాం కష్టపడి చదవి శాస్త్రవేత్తగా ఎదిగారని, దేశానికే అవసరమైన అణుబాంబుల తయారీకి కృషి చేశారని అన్నారు. దేశ రాష్ట్రపతిగా పనిచేసి ప్రపంచ దేశాలకు భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పారని కొనియాడారు.అనేక అత్యున్నత రాకెట్లను ఆకాశానికి పంపడంలో కలాం అద్యుడని పేర్కొన్నారు. యువతకు పలు సూచనలు, సలహాలు ఇచ్చే కలాం జీవితం అందరికీ అదర్శనీయమని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లు లావూరి శ్రీను నాయక్, రాంబాబు నాయక్,లావూరి శంకర్ నాయక్, సపావత్ బాలు నాయక్, అజ్మీర లింగానాయక్, లావూరి శ్రీను, జర్నలిస్టులు పేర్ల వెంకన్న, వేణు, రమేశ్ నాయక్,బాలాజీ, ధనుంజయరెడ్డి, సుమన్,వెంకట్,తదతరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### – మండల వైద్యాధికారి డా. సన



**హుజూర్‌నగర్,జూలై27 మనంన్యూస్:** వర్షాకాల సీజన్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానల వలన వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డా. సన అన్నారు. గురువారం తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించి విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ నూర్జహాన్ బేగం, ఇందిరాల రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాతావరణంలో మార్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలి:డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**కోదాడ,జులై 27 మనం న్యూస్:** మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని పల్లె దవాఖానా ను జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల వల్ల మానవుని శరీరంపై ప్రభావం చూపిస్తాయని,నీటి సంబంధిత,ఆహార సంబంధిత మరియు కీటక జనిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అత్యవసర సహాయానికి 040 24651119 నెంబర్ కి ఫోన్ చేయవచ్చని లేదా 9908595187 నెంబర్ కి ఫోన్ చేయవచ్చు అని తెలిపారు.గర్భిణీ స్త్రీలు ఇటువంటి విపత్కర పరిస్థితిలో 102 వాహనం కొరకు సంప్రదించవచ్చని అన్నారు.నీళ్ల విరోచనాలు అయ్యేవాళ్ళు ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి ఓ.ఆర్.ఎస్ ను ఉపయోగించాలని అన్నారు.అనంతరం గ్రామంలో కొన్ని గృహాలను సందర్శించారు.ప్రజలు తమ పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా ప్రజలు చూసుకోవాలని అన్నారు.ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వ ఉండే ప్రదేశాలు ఉంటే కిరోసిన్ కానీ మడ్ ఆయిల్ కానీ ఉపయోగించడం వల్ల దోమలు పెరగకుండా చూసుకోవచ్చు అని అన్నారు .ఆయిల్ బాల్స్ తయారీ విధానం తెలియజేశారు. అవసరమైన చోట్ల గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గ్రామాలలో పంచాయతీ సెక్రెటరీ,ఇతర అధికారుల సమన్వయంతో ఆరోగ్య సిబ్బంది పనిచేయాలని తెలిపారు.దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా చూసుకోవాలని అన్నారు.తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురైన వారు 14416 ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి సూచనలు సలహాలు తీసుకోవాలని అన్నారు.నీటిని కాచి చల్లార్చి వడగట్టి వాడుకోవడం అత్యుత్తమైన మార్గమని దీని వల్ల నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు ఎక్కువ శాతం అరికట్టవచ్చని అన్నారు.ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే విధానాన్ని పాటించాలని కోరారు.ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.వీరితో పాటు కాపుగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ధర్మ తేజ,గుడిబండ పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ సుష్మ,సూపర్వైజర్ సిద్దమ్మ,ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మి సుధా,చంద్రకళ, ఆశా కార్యకర్తలు కళావతి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## లెక్కకు మించి ప్రమాదలకు తావిచ్చి



**మాడుగులపల్లి, జులై 27 ( మనం న్యూస్ ) :** మాడుగులపల్లి మండల కేంద్రంలో ఆటో ప్రయాణం ప్రమాదకరంగా మారింది ఆటో వాహన చోదకులు నిబంధనలు తుంగలో తొక్కి పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్తున్నారు పరిమితికి మించి ప్రయాణికులు తరలించడం నిషేధం నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది వాహన శోధకులు ఇష్టానుసారంగా ప్రయాణికులను వాహనాల్లో తరలిస్తున్నారు పర్యవేక్షించాల్సిన పోలీస్ లు రవాణా శాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు ఏదైనా పెను ప్రమాదం చోటుచేసుకుని భారీగా నష్టం జరిగిన సమయాల్లోనే హడావుడి చేసి వదిలేస్తారు ఆ తరువాత పరిస్థితి యధావిధిగా కొనసాగుతుంది తమ గమ్యస్థానానికి చేరుకునేందుకు ఆటోలను ఆశ్రయిస్తుంటారు అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ఎక్కించుకుంటారు డ్రైవర్ కూర్చోవాల్సిన ఒకరికి అనువైన సీటులో ముగ్గురు కూర్చొని ప్రయాణిస్తుంటారు ఇలాంటి సమయాల్లో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి విలువైన ప్రాణాలు దారిలో కలుస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆటో డ్రైవర్లకు ఓనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

# వలిగొండలో భారీ వర్షం...

### – మల్లేపల్లి చెరువుకు గండి నిలిచిపోయిన రాకపోకలు...
### – సంఘటన స్థలాన్ని సందర్శించిన ఏసిపి మొగులయ్య

**వలిగొండ, జులై 27 (మనం న్యూస్):** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వలిగొండ గ్రామపంచాయతీ పరిధిలోని మల్లేపల్లి గ్రామ చెరువుకు గురువారం రెండు గంటల ప్రాంతాల గండి పడింది. దీంతో వలిగొండ నుండి వెలువర్తి, మొగిలి పాక తదితర గ్రామాలకు వెళ్లే రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. ఎడతెరిపి లేకుండా మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో చెరువులు కుంటలు నిండుకుండల నిండిపోయాయి వరద ఉధృతి పెరగడంతో మల్లేపల్లి చెరువు నిండుకుండలా మారి ఒకేసారి గండిపడింది. దీంతో వరద దిగువ ప్రాంతాలకు వెళ్లడంతో వెలువర్తి గ్రామాలకు వెళ్లే రాకపోకలను పోలీసులు పూర్తిగా నిలిపివేశారు. అదేవిధంగా నీరు లోతుకుంట చెరువులోకి చేరుతూ ఉండడంతో వలిగొండ నుండి తిరుమలగిరి వెళ్లే వాహనాలను పూర్తిగా పోలీసులు నిలిపివేశారు. లోతుకుంట సమీపంలో మెయిన్ రోడ్డుపై వరద ఉధృతి పెరగడంతో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తగా స్థానిక ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ ఎక్కడికక్కడ వాహనాలను నిలిపివేసి వేరే మార్గం గుండా వాహనాలను మళ్లిస్తున్నారు. అంతేగాక మూసిలో వరద ఉధృతి విపరీతంగా పెరగడంతో సంగం, బొల్లెపల్లి గ్రామాల మధ్య ఉన్న మూసి బ్రిడ్జి పై నుండి ఎవరు వెళ్లకుండా రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. హైదరాబాదులో కురుస్తున్న భారీ వర్షం కారణంగా మూసిలో వరద ఉధృతి పెరిగింది. దీంతో ముందు జాగ్రత్తగా చర్యగా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసులను నియమించి రాకపోకలను నిలిపివేశారు. మల్లెపల్లి చెరువుకు గండి పడిన ప్రదేశాన్ని గురువారం చౌటుప్పల్ ఏసిపి మొగిలయ్య, స్థానిక ఎస్సై ప్రభాకర్ తో కలిసి సందర్శించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ కోరారు. అత్యవసరమైతేనే బయటికి రావాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ సంఘటన స్థలాన్ని తాసిల్దార్ గణేష్ నాయక్ ఆర్ ఐ రాజేశ్వర్ కూడా సందర్శించి ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరారు.



6 మనం
Follow : @Manamnews
శుక్రవారం | నల్లగొండ
28 | 07 | 2023
www.manamnews.com
epaper.manamnews.com
నల్లగొండ

# ఉధృతంగా ప్రవహిస్తున్న మోత్కూరు బిక్కేరు వాగు

- చెరువులను తలపిస్తున్న పంట పొలాలు
- నిండుకుండలా మోత్కూరు పెద్ద చెరువు
- ఎస్బిఐ ప్రధాన రహదారిపై భారీగా నీటి ప్రవాహం ఉండదంతో ఇబ్బందులు ఎదుర్కొన్న వాహనదారులు
- వరద ప్రవాహం చెరువులోకి మళ్లించేందుకు చర్యలు తీసుకున్న అధికారులు



**మోత్కూర్, జూలై 27 (మనం న్యూస్):** వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇళ్లకే పరితమయ్యారు బుధవారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పైనుంచి భారీగా వరద ప్రవాహం రావడంతో మోత్కూర్ బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది మోత్కూర్ లో ఉన్న చెరువు పూర్తిగా నిండడంతో అధికారులు నీళ్లను కిందికి వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు పంట పొలాలు చెరువులను తలపించాయి పైనుంచి వరద ప్రవాహం తో ఎస్బిఐ బ్యాంక్ ఎదుట ఉన్న ప్రధాన రహదారిపై వరద ప్రవాహం పెరగడంతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు ప్రధాన రహదారి పై వరద ప్రవాహం నిలవకుండా చెరువులోకి మళ్లించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు వర్షాలకు భారీగా ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు అయ్యారు మండలంలోని పొడిచేడు గ్రామంలో గోగుల శివయ్య గూడపూరి నరసయ్య ఇల్లు కూలిపోవడంతో సర్పంచ్ పేలపూడి మధు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మోత్కూర్ ఇందిరా నగర్ కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో జనరేటర్ సహాయంతో బాధితులు నీళ్లను తొలగించుకున్నారు. ఏ సి పి మదన్ మోహన్ ఆధ్వర్యంలో మోత్కూర్ ఎస్సై ఏమి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి తో కలసి రెస్క్యూ టీం సిబ్బంది తో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు బిక్కేరు వాగు ఉధృతీ సాయంత్రం కల్లా పెరిగే అవకాశం ఉండడంతో పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

# జిపి కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

- లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తాం కలెక్టరేట్ ముట్టడి లో నేతల హెచ్చరిక



**నల్గొండ -జులై 27 (మనం ప్రతినిధి ) :** తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆలోపు పిఆర్సి జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనం అమలుకై సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని లేదంటే పోరాటం మరింత ఉధృతం చేస్తామని సిఐటియు జేఏసీ నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.జేఏసీ ఆధ్వర్యంలో గత 22 రోజులుగా జరుగుతున్న నిరవధిక సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ నల్లగొండ కలెక్టరేట్ ను వేలాది మంది కార్మికులతో ముట్టడించారు.ఈ సందర్భంగా లిసిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిలి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అన్నారు. 22 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా పోటీ కార్మికులను పెట్టి నిర్బంధం ద్వారా సమ్మెను అనుచాలని చూస్తే మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. లికెవిపిఎస్,ఐద్వా, వృత్తిదారుల సంఘాలు, పి వై ఎల్, తెలంగాణ విద్యావంతుల వేదిక సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాలడుగు నాగర్జున, పాలడుగు ప్రభావతి,గంజి మురళీధర్,ఇందూరి సాగర్, పందుల సైదులులి జిపి కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతూ మాట్లాడారు. కలెక్టరేట్ ముట్టడికి ముఖ్యఅతిథిగా లిహాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే కనీస వేతనం19 వేలు అమలు చేయాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్ లను సహాయ కార్యదర్శి గా నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీరాజ్ కమిషనర్,కలెక్టర్,డిపిఓ, ఎంపీడీవో,పంచాయతీ కార్యదర్శి,సర్పంచులకు వినతి పత్రాలు ఇచ్చిన ప్రభుత్వం స్పందించలేదు కాబట్టే సమ్మెలోకి వెళ్లామని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు లిజేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక వినోద్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు బి నరసింహ, సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శులు దండంపెల్లి సత్తయ్య ,నారబోయిన శ్రీనివాస్, నల్ల వెంకటయ్య, ఏర్పుల యాదయ్య, కానుగు లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, వరికుప్పల ముత్యాలు, జేఏసీ జిల్లా కో కన్వీనర్ పోలే సాంబయ్య, పొన్న అంజయ్య, యన్ నరసింహ, పి సర్వయ్య, ఏర్పుల సైదులు,ఎండి జహీర్,ఎర్ర అరుణ, యాదమ్మ కళావతి రామలింగయ్య,ఎల్లేష్ ,కె రాములులి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**తిరుమలగిరి జూలై 27 మనం న్యూస్ః** మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఈగలు, దోమల వలన సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా. మల్లెల వందన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలుషిత నీరు ఆహార పథర్థాలు తినటం వలన డైయేరియా, నీళ్ల విరోచానాలు, టైఫాయిడ్ జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, కావున ప్రజలు కాచి చల్లార్చి, వడబోసిన నీటి ని త్రాగాలని, ఈగలువాలిన పదార్థాలను తీసుకోవద్దని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాలలో చిన్న చిన్న పూల కుండీలు, వాడిపడేసి డిస్పోజల్ గ్లాసులలో కొబ్బరి బొండాలలో, కూలర్వంటి ప్రదేశాలలో దోమలు గుడ్లు పెట్టి తమ సంతతని పెంపొందిస్తాయని, దీంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వీటిని దృష్టిలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వార్డు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి.రమణాచారి



**నల్గొండ, జులై27( మనం న్యూస్) :** నల్గొండ పట్టణంలో గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వార్డ్ అధికారులు స్థానికంగా ఉంటూనే అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ డా. కె. వి. రమణాచారి సూచించారు. గురువారం మున్సిపల్ సమావేశ మందిరంలో వార్డుధికారులు మెప్మా ఆర్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ వార్డు అధికారులు మెప్మా సిబ్బంది స్థానికంగా ఉంటూ వారి పరిధిలో వర్షాలు వరదల వల్ల కలిగే ఇబ్బందులను ఎప్పటికప్పుడు గుర్తించి సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు వచ్చిన శిథిలావస్థలో ఉన్న భవనాలు ప్రమాదకరంగా ఉన్న వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులకు సమాచారం అందించి ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. మరో రెండు రోజులపాటు కూడా వర్షాలు ఉన్న నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఏమైనా సమస్య వస్తే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పట్టణ మహిళలకు ప్రతి ఆదివారం 10గంటల 10 నిమిషాలకు అనే కార్యక్రమం పై విస్తృతంగా అవగాహన కల్పించి ప్రతి మహిళ ను భాగస్వామ్యం చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చైతన్యం చేయాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల డ్రైనేజీల్లో స్తంభించి మురికి నీరు రోడ్డుపైకి వచ్చి ప్రజల అనారోగ్యాల బారిన పడే ప్రమాణం ఉన్నందున వీధులకు వచ్చిన ట్రాక్టర్లకు చెత్తనందించాలని సూచించారు. తెలంగాణకు హరితహారం లో భాగంగా ఇంటింటికి చెట్ల పంపిణీ కార్యక్రమంలో పట్టణంలో ప్రతిరోజు 8 వార్డులో చొప్పున స్థానిక కౌన్సిలర్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం జరుగుతున్నందున ప్రతి మహిళను ఆ చెట్ల నాటి వాటిని సంరక్షించుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఏఎంసీ సయ్యద్ ముసబ్ అహ్మద్ టౌన్ ప్లానింగ్ అధికారి నాగిరెడ్డి డిఈ వెంకన్న ఏఈ రవీందర్ శానిటరి ఇన్స్పెక్టర్ నాగరాజు తదితరులు ఉన్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

- జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**మోత్కూర్, జులై27( మనం న్యూస్) :** ఎడతెరిపిలేని కురిసిన వర్షాలకు మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్, తో కలిసి వరదలకు దెబ్బతిన్నటువంటి రోడ్లను పరిశీలించారు అనంతరం వరద ప్రవాహంతో రోడ్లపై వరద నిలవడంతో మోత్కూర్ అధికారులు చెరువులోకి మళ్లించిన పనులను పరిశీలించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని మరియు రోడ్లపై నీరు నిలవకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తీపి రెడ్డి సావిత్రి మేఘరెడ్డి , మున్సిపల్ కమిషనర్ సి శ్రీకాంత్ , మున్సిపల్ సిబ్బంది శ్రవణ్ మోహన్ విక్రం పాల్గొన్నారు.



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**గరిడేపల్లి,జూలై27,మనంన్యూస్ః** గత 4రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన ఎటువంటి నష్టం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు కలెక్టర్ వెంకట్రావు సూచించారు. గురువారం మండల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ.... వర్షాలకు వాగులు, చెరువులు పొర్లితే వెంటనే సహాయకచర్యలు చేపట్టాలనిత శిదిలావస్తలో ఉన్న భవనాలు, ఇండ్ల వద్ద నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కార్తీక్, ఎంపీడీవో వనజ, పోలీసు, విద్యుత్, పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.